*This Question Paper contains 16 printed pages.*
***(Part - A & Part - B)***

Sl.No.0200020

# 08 (Te)

**(MARCH, 2017)**

પ્રશ્ન પેપરનો સેટ નંબર જેની સામેનું વર્તુળ OMR શીટમાં ઘટ્ટ કરવાનું રહે છે.

**Set No. of Question Paper circle against which is to be darken in OMR sheet.**

**02**

**Part - A : Time : 1 Hour / Marks : 50**
**Part - B : Time : 2 Hours / Marks : 50**

## (Part - A)

## మొదటి విభాగం

***Time : 1 Hour]*** ***[Maximum Marks : 50***

**సూచనలు:**

1) పార్ట్ - **A** లో ఇవ్వబడిన 50 లక్ష్యాత్మక ప్రశ్నలకు తప్పక సమాధానం రాయవలెను.

2) 1 నుండి 50 లక్ష్యాత్మక ప్రశ్నలకు ఒక్కొక్క దానికి 1 మార్కు ఇవ్వబడినది.

3) ప్రతి ప్రశ్న జాగ్రత్తగా చదివి సరియైన సమాధానాన్ని ఓ.యమ్.ఆర్. షీట్‌లో గుర్తించాలి.

4) మీకు ఇచ్చే ఓ.ఎమ్.ఆర్ షీట్‌లో (A) O, (B) O, (C) O, (D) O వలే ఉండును. అనగా ఆంగ్ల A, B, C, D ల ప్రక్కన సున్నాలు (O) ఉండును. సరియైన్న సమాధానం ఉన్న అక్షరం ప్రక్క సున్నాను నల్లగా (●) H.B పెన్సిల్‌తో లేదా నల్ల పెన్నుతో చేయవలెను.

5) ప్రశ్న పత్రంలో ముద్రించిన సెట్ నంబరు OMR షీట్‌లో ప్రశ్న పత్రం యొక్క కుడివైపున పైభాగములో కేటాయించిన కాలములో వ్రాయవలెను.

---

1) 'రక్షణ కల్పించు' అనే జాతీయాన్ని ఏ అర్థంలో ఉపయోగిస్తారు.

(A) దడిగట్టు (B) గోడగట్టు

(C) ఇల్లుగట్టు (D) ఏదీకాదు

2) 'జయంతి' అనగా

(A) చనిపోయిన దినము (B) పెళ్లిఅయిన దినము

(C) పుట్టినదినము (D) ఉపనయనమైన దినము

3) 'శ్రీకాళహస్తీశ్వర శతకం' రచయిత ఎవరు.

(A) ధూర్జటి (B) రామదాసు

(C) అన్నమయ్య (D) నంబి శ్రీధర్‌రావు

4) తెలంగాణా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఎవరు.

(A) కె.టి.ఆర్.

(B) ఎన్టీఆర్

(C) వై.యస్.ఆర్.

(D) కె.సీ.ఆర్.

5) ఆచార్య సింగిరెడ్డి నారాయణరెడ్డి (సినారె) గారు రచించిన పాఠంపేరు.

(A) దానశీలము (B) జీవన భాష్యం

(C) వీరతెలంగాణ (D) లక్ష్యసిద్ధి

6) 'తెలంగాణ సంస్కృతి, వైభవం' ఇతి వృత్తంలో కూడిన పాఠం పేరు.

(A) బిక్ష (B) భూమిక

(C) నగరగీతం (D) గోలకొండ పట్టణము

7) గోలకొండ పట్టణ రూపశిల్పి ఎవరు.

(A) అజంఖాన్

(B) ఔరంగజేబు

(C) కులీకుతుబ్‌షా

(D) ఏదీకాదు

8) 'వీరతెలంగాణా' పాఠ్యాంశ రచయిత ఎవరు.

(A) దాశరథి కృష్ణమాచార్య (B) శ్రీనాథుడు

(C) బమ్మెర పోతన (D) గూడూరి సీతారాం

9) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినం ఏది?

(A) 20 జూన్ 2014

(B) 2 జనవరి 2014

(C) 2 జూలై 2015

(D) 2 జూన్ 2014

10) త్రికసంధిలో 'త్రికం' అనగా

(A) క, గ, చ

(B) ఆ, ఇ, ఓ

(C) అ, ఈ, ఏ

(D) అ, ఉ, లు

11) పుట్టినిల్లు పదంలోని సంధి ఏమిటి?

(A) ఉత్వసంధి (B) ఇత్వసంధి

(C) అత్వసంధి (D) ఆమ్రేడిత సంధి

12) రాముడు + అతడు పదాన్ని కలుపగా ఏర్పడు సంధి ఏమిటి?

(A) గసడ దవదేశ సంధి (B) ఉత్వసంధి

(C) సవర్ణదీర్ఘసంధి (D) యడాగమ సంధి

13) అత్యద్భుతంలోని సంధి ఏమిటి?

(A) రుగాగమ సంధి

(B) యణాదేశ సంధి

(C) టుగాగమ సంధి

(D) వృద్ధి సంధి

14) విశ్వంభరుడు నందు గల సమాసము.

(A) విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

(B) షష్ఠీ తత్పురుష సమాసం

(C) ద్వితీయ తత్పురుష సమాసం

(D) బహువ్రీహి సమాసం

15) పదాన్యోత్తముడు లో గల సమాసము.

(A) విశేషణోత్తర పదకర్మదారయ సమాసము

(B) సప్తమీ తత్పురుష సమాసము

(C) ద్విగు సమాసము

(D) చతుర్థీ తత్పురుష సమాసము

16) పశ్చిమము అనే పేరు గల దిక్కు. విగ్రహ వాక్యములో గల సమాసం.

(A) చతుర్థీ తత్పురుష సమాసం

(B) విశేషణ పూర్వపద కర్మదారయ సమాసం

(C) సంభావనా పూర్వపద కర్మదారయ సమాసం

(D) రూపక సమాసం

17) "లింగయ్య నాయకునికి ఉసిరికాయ ఇచ్చాడు": ఈ వాక్యం క్రింది వానిలో దేనికి చెందినది.

(A) సామాన్య వాక్యం

(B) కర్తరీ వాక్యం

(C) కర్మణీ వాక్యం

(D) సంశ్లిష్ట వాక్యం

18) "రామాయణం వాల్మీకిచే రచించబడినది" ఈ వాక్యం క్రింది వానిలో దేనికి చెందినది.

(A) కర్తరీ వాక్యం

(B) సామాన్య వాక్యం

(C) సంశ్లిష్ట వాక్యం

(D) కర్మణీ వాక్యం

19) "దేహాన్ని పంచభూతాలు నిర్మించాయి" క్రింది వానిలో ఏ రకానికి చెందిన వాక్యం.

(A) కర్మణీ వాక్యం

(B) సంశ్లిష్ట వాక్యం

(C) కర్తరీ వాక్యం

(D) సామాన్య వాక్యం

20) "ఆమె ముఖం అందంగా ఉంది" దీనిలోని అలంకారం.

(A) ముక్తపద గ్రస్త అలంకారం

(B) వృత్యాను ప్రాస అలంకారం

(C) అంత్యానుప్రాస అలంకారం

(D) ఉపమాలంకారం

21) నగరా మోగిందా

నయగార దూమికిందా : లోని అలంకారం.

(A) అంత్యాను ప్రాసాలంకారం

(B) అతిశయోక్తి అలంకారం

(C) చేకానుప్రాసాలంకారం

(D) స్వభావోక్తి అలంకారం

22) "అజ్ఞానాంధకారం తొలగితే మంచిది", దీనిలోని అలంకారం.

(A) లాటాను ప్రాసలంకారం

(B) రూపకాలంకారం

(C) శ్లేషాలంకారం

(D) యమకం

23) భ, ర, న, భ, భ, ర, వ సూత్రం గల పద్యం.

(A) చంపక మాల (B) శార్దూలం

(C) ఉత్పలమాల (D) మత్తేభం

24) "వటుని కాళ్ళు గడుగ వరహేను ఘటమున" ఈ క్రింది వానిలో ఏ పద్యపాదమో గుర్తించండి.

(A) ఆటవెలది

(B) సీసం

(C) తేటగీతి

(D) ద్విపద

**25)** స, భ, ర, న, మ, య, వ సూత్రం గల పద్యం.

(A) శార్దూలం

(B) ఉత్పలమాల

(C) చంపకమాల

(D) మత్తేభం

**26)** రాయుడు గారి క్షేత్రములో మంచి పంటలు పండాయి. గీత గీసిన పదానికి అర్థం.

(A) గృహం

(B) తోట

(C) పొలం

(D) నేల

**27)** భారత స్వాతంత్ర్య సమరంలో పెక్కు మంది వీరులు స్వర్గస్థులయ్యారు. గీత గీసిన పదానికి అర్థం.

(A) యుద్ధం

(B) కలహం

(C) చరిత్ర

(D) మరణము

**28)** కర్ణుని ఈవి లోక ప్రసిద్ధం నందు గీత గీసిన పదంనకు అర్థం ఏమి.

(A) స్నేహధర్మం (B) త్యాగం

(C) పరాక్రమం (D) న్యాయం

29) కులములో అందరూ యోగ్యులు ఉండరు. నందు గీతగీసిన పదానికి నానార్థం ఏమిటి?

(A) వంశము/నేల

(B) వంశము/గోత్రము

(C) వంశము/శరీరము

(D) వంశము/కాలము

30) లక్ష్మీదేవికి భర్త హరి నందు గీతగీసిన పదానికి నానార్థం ఏమిటి?

(A) విష్ణువు/బ్రహ్మ

(B) విష్ణువు/సింహం

(C) విష్ణువు/శివుడు

(D) విష్ణువు/సముద్రం

31) సిరి సంపదలు కలవాడు పుణ్యాత్ముడు నందు గీతగీసిన పదానికి నానార్థాలు ఏమిటి?

(A) పార్వతి/లక్ష్మి

(B) సరస్వతి/లక్ష్మి

(C) సంపద/లక్ష్మి

(D) శశి/సరస్వతి

32) సూర్యుడు మంచి తేజము గలవాడు నందు గీతగీసిన పదానికి నానార్థం ఏమిటి?

(A) ప్రకాశము/వెలుగు

(B) ప్రకాశము/కాంతి

(C) ప్రకాశము/పరాక్రమము

(D) ప్రకాశము/తేజము

33) స్వాతంత్రోద్యమం బ్రిటీష్ వారి గుండెల్లో కల్లోలం రేపింది. అను సొంత వాక్యంలో గీత గీసిన పదానికి సమానార్థం ఏమిటి?

(A) వ్యాకులత

(B) ఆతురత

(C) ఆందోళన

(D) భయపడుట

34) వీరులెప్పుడూ ప్రాణాలను అర్పించడానికి వెనుకాడరు. సొంత వాక్యంలో గీతగీసిన పదానికి సమానార్థం.

(A) ముందడుగు వేయరు

(B) పారిపోతారు

(C) వెనుకంజవేయరు

(D) పైవేవికావు

35) ఉపాధ్యాయుడు చెప్పే పాఠాన్ని చెవి వారిచ్చి వినాలి. సొంత వాక్యంలో గీతగీసిన పదానికి సమానార్థం.

(A) శ్రద్ధగా వినకపోవడం

(B) శ్రద్ధగా చూడగ పోవడం

(C) శ్రద్ధగా వినడం

(D) పైవేవి కావు

36) కుటిల వాజితనం పనికి రాదు. సొంత వాక్యంలో గీతగీసిన పదానికి సమానార్థం ఏమిటి?

(A) కుతంత్రం

(B) మోసం

(C) కుట్ర

(D) కుళ్ళు

37) తూర్పు దిశకు సూర్యుడు ఉదయిస్తాడు. గీత గీసిన పదానికి పర్యాయపదాలు ఏమి?

(A) దిక్కు/వైపు

(B) దిక్కు/తీరము

(C) దిక్కు/ఆశ

(D) దిక్కు/ప్రాంతము

38) చెరువులో జలేజములు బాగున్నాయి. గీత గీసిన పదానికి పర్యాయపదాన్ని గుర్తించండి.

(A) నల్లకలవలు/పద్మములు

(B) పద్మము/కమలములు

(C) పద్మములు/కలువలు

(D) చేపలు/కప్పలు

39) వేప వృక్షం నుండి వచ్చే గాలి ఆరోగ్యప్రదం నందు గీత గీసిన పదానికి పర్యాయపదం ఏమి?

(A) చెట్టు/పువ్వు

(B) చెట్టు/తరువు

(C) చెట్టు/కొమ్మ

(D) చెట్టు/వేరు

40) పారిజాతం పువ్వులు నేడు దొరకడం లేదు నందు గీత గీసిన పదానికి పర్యాయపదం ఏమి.

(A) పూలు/కాయలు

(B) పూలు/గింజలు

(C) పుష్పములు/కుసుమములు

(D) పూలు/పిందెలు

41) మనుష్యుడు మరీ దుర్మార్గంగా ఉన్నాడు నందు గీత గీసిన ప్రకృతికి వికృతిని గుర్తించండి.

(A) మానిసి

(B) మానవుడు

(C) మనుజుడు

(D) నరుడు

42) ఈ పట్టణంలో జనసంఖ్య ఎక్కువ. నందు గీత గీసిన ప్రకృతికి వికృతిని రాయండి.

(A) పట్టము

(B) పట్నము

(C) పత్తనం

(D) పతనము

43) నీ రేఖ బాగోలేదు నందు ప్రకృతికి వికృతిని గుర్తించండి.

(A) రేఖా

(B) రేక

(C) రైక

(D) రేకు

44) నాకు ఈ గ్రామంలో నా మిత్రుడు ఆధారం చూపించాడు. నందు ప్రకృతికి వికృతిని తెల్పండి.

(A) ఆదరువు

(B) ఆదృతి

(C) అదరం

(D) ఆసరా

45) జలము నందు పుట్టినది దీనికి వ్యుత్పత్త్యర్థాన్ని తెలపండి.

(A) జలేజము

(B) కప్ప

(C) చేప

(D) తాబేలు

46) జలములు దీనిచే ధరింపబడతాయి. దీనికి వ్యుత్పత్త్యర్థాన్ని తెలపండి.

(A) పయోధి
(B) వారిధి
(C) ఉదధి
(D) జలధి

47) మూడడుగులచే భూమిని కొలచినవాడు దీని వ్యుత్పత్త్యర్థాన్ని తెలపండి.

(A) త్రివిక్రముడు
(B) శివుడు
(C) ఇంద్రుడు
(D) బ్రహ్మ

48) నీరజము నందు పుట్టినవాడు. దీని వ్యుత్పత్త్యర్థాన్ని తెలపండి.

(A) కప్ప
(B) తాబేలు
(C) చేప
(D) నీరజభవుడు

49) వెంబడి పీడించేవాడు అనే జాతీయాన్ని ఏ అర్థంలో వాడుతారు.

(A) నక్షత్రకుడు
(B) నక్షత్రకుడు కాదు
(C) నరహరి
(D) పైవేవికావు

50) 'అయిపోయినవి' అనే జాతీయాన్ని ఏ అర్థంలో వాడుతారు.

(A) అయిపోలేదు
(B) నిండుకొన్నవి
(C) ఖాళీఅయ్యాయి
(D) పైవేవికావు

# 08 (Te)

(MARCH, 2017)

## (Part - B)

## రెండవ విభాగం

*Time* : 2 Hours] *[Maximum Marks : 50*

సూచనలు:

1) చేతి వ్రాత స్పష్టంగా వ్రాయవలెను.
2) పార్ట్ - B లో నాలుగు ఉప విభాగాలున్నాయి మరియు 1 నుండి 18 ప్రశ్నలు ఉన్నవి.
3) అన్ని ప్రశ్నలకు జవాబులు రాయవలెను. అంతర్గతంగా 'ఎంపిక విధానం' ఇవ్వబడింది.
4) ప్రతి ప్రశ్నకు గల మార్కులు వాటి ప్రక్కనే వేసి ఉన్నవి.
5) ప్రతి విభాగము క్రొత్త పేజీలో మొదలు పెట్టవలెను.
6) క్రమానుసారంగా వ్రాయవలెను.

## ఉప విభాగం - I

■ క్రింద ఇవ్వబడిన ప్రతిప్రశ్నకు 5 లేక 6 వాక్యాలలో సమాధానం రాయుము. [8]

1) నేటి సమాజానికి దాతృత్వం గల వ్యక్తుల ఆవశ్యకతను తెలపండి?

2) మీ గ్రామంలోని ప్రకృతిని లేదా మీ ఊరి ప్రత్యేకతలను గురించి రాయండి.

3) శతక పద్యాలలోని నీతులు నిత్యజీవితంలో ఎట్లా ఉపయోగపడుతాయో విశ్లేషించి రాయండి?

4) "తెలంగాణ కథ పుట్టుక నుండి సామాజిక చైతన్యంతోనే కొనసాగుతూ వచ్చింది" అనే వాక్యం ద్వారా మీకేమర్థమయిందో వివరించండి?

■ ఈ క్రింది వానిని పరోక్ష కథనంలోకి మార్చి రాయండి [2]

5) "హైదరాబాదు రాజ్యం ఇండియన్ యూనియన్‌లో విలీనమైంది" అని సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రకటించారు.

6) "సుదీర్ఘకాలం అణచివేయబడిన జాతి ఆత్మ తన గొంతు వినిపిస్తుంది" అని నెహ్రూ అన్నారు.

■ క్రింది సంశ్లిష్ట వాక్యాన్ని సామాన్య వాక్యాలుగా విడదీసి రాయుము. [2]

7) గీత బజారుకు వెళ్ళి కూరగాయలు కొన్నది.

## ఉప విభాగం - II

■ ఈ క్రింది ప్రశ్నలకు మూడు లేక నాలుగు వాక్యాలలో సమాధానం రాయుము. [6]

8) నగరంలో మనిషి జీవన విధానాన్ని పాఠం ఆధారంగా వివరించండి?

9) మిత్రుడు పుస్తకం వలె మంచి దారి చూపుతాడని ఎట్లా చెప్పగలవు?

10) కోపం వల్ల కలిగే దుష్పరిణామాలను గూర్చి రాయండి?

■ ఈ క్రింది ప్రశ్నలకు నాలుగు లేక ఐదు వాక్యాలలో సమాధానం రాయుము. [4]

11) వ్యసనాల వల్ల ఎటువంటి నష్టాలు కలుగుతాయి?

12) సంపాదకీయాలు పత్రికల్లో ఎందుకు రాస్తారు.

13) పద్యం చదివి ఇచ్చిన ప్రశ్నలకు తగిన జవాబు రాయుము. [3]

"అక్షరంబు వలయు కుక్షి జీవనులకు
నక్షరంబు జిహ్వ కిక్షు రసము
అక్షరంబు తన్ను రక్షించు గావున
నక్షరంబు లోక రక్షితంబు".

ప్రశ్నలు: 1) మానవులకు ఏం కావాలి?

2) అక్షరము దేనిని రక్షిస్తుంది?

3) ఈ పద్యానికి "శీర్షికను" సూచించండి?

## ఉప విభాగం - III

14) ఈ క్రింది అపరిచిత గద్యమును చదివి క్రింద ఇచ్చిన ప్రశ్నలకు సరియైన సమాధానాలు రాయండి. [5]

దశరథుడు శ్రీరామ పట్టాభిషేక వార్తను తెలపడానికి కైకేయి వద్దకు వచ్చాడు. కటికనేలపై ఉన్నది కైకేయి. తీవ్రమైన అలకతో ఉన్నది. దశరథుడు ఓదార్చడానికి పూనుకున్నాడు. కాని అతని ప్రయత్నమంతా బూడిదలో పోసిన పన్నీరైంది. ఏం చేయాలో పాలుపోలేదు. విషయమడిగాడు. అదే అదునుగా భావించింది కైకేయి. నాకొక కోరిక ఉంది. దాన్ని మీరే తీర్చాలి. అలా తీరుస్తానని మాట ఇవ్వాలన్నది. ప్రాణానికి ప్రాణమైన శ్రీరాముడు మీద ఒట్టు పెట్టి సరేనన్నాడు. దశరథుడు. ఇంకేం మనసులోని మాటను చెప్పేసింది. గతంలో మీరిచ్చిన రెండు వరాలను ఇప్పుడు కోరుకుంటున్నాను. శ్రీరాముడు కోసం ఏర్పాటు చేసిన సన్నాహాలతో భరతుడికి పట్టాభిషేకం చేయాలి. శ్రీరాముడు నారచీరలు, జింకచర్మం ధరించి, జటాధారి అయి దండకారుణ్యానికి వెళ్ళి తాపస వృత్తిలో పదునాల్గు సంవత్సరాలు ఉండాలి. శ్రీరాముడు ఇప్పడే, నేను చూస్తుండగానే బయలుదేరాలి అని కోరింది.

ప్రశ్నలు:

1) బూడిదలో పోసిన పన్నీరు అంటే ఏమిటి?
2) కైకేయి కోరికలెన్ని?
3) కైకేయి మొదటి కోరిక ఏమిటి?
4) తపస్సు చేసుకునేవారెలా ఉంటారు?
5) అలక అంటే ఏమిటి?

(లేదా)

పై పేరాగ్రాఫ్‌ను $\frac{1}{3}$ వంతుకు కుదించి రాయుము. మరియు చక్కటి శీర్షికను ఎంపిక చేసి రాయుము.

15) ఆడిన మాట తప్పకపోవడం, దానగుణం కలిగి ఉండడం, మొదలయిన విశిష్ట లక్షణాల ఆవశ్యకతనూ తెలుపుతూ నినాదాలు, సూక్తులు నోటీస్ బోర్డుపై రాయండి. [3]

(లేదా)

సెల్ఫీ ఫోటోల వలన కలిగే ప్రయోజనం కన్నా నష్టం ఎక్కువ అని హైదరాబాద్‌లోని మీ మిత్రునికి ఇ-మెయిల్ రాయండి.

16) 'స్వచ్ఛభారత్' ను ఉద్యమంగా దేశంలో అందరూ పాటించాలని ప్రభోధిస్తూ కరపత్రం తయారు చేయండి. [5]

(లేదా)

కాశీపట్టణ విశేషాలు తెలుసుకొని నివేదిక తయారుచేయండి.

## ఉప విభాగం - IV

17) అవయవదానం ఆవశ్యకతను తెలియజేస్తూ పత్రికా సంపాదకుడికి లేఖ రాయండి. [4]

18) క్రింద ఇచ్చిన మూడు విషయాలలో ఒక దాని గురించి 200 పదాలకు మించకుండా ఒక వ్యాసం రాయుము. [8]

1. ఉగ్రవాదం-విపరిణామాలు.
2. వార్తాపత్రికలు.
3. విద్యార్థుల-క్రమశిక్షణ.